# ఆదర్శ బాలురు

శ్రీ ముంగర కోటేశ్వరరావు

పసిడి పలుకులు పలికెడి పాపలార!
భావి పౌరులవలెనను బాలలార!
ఆలకించుడీ! మీరలు యాసతోడ
మీకు బుద్ధులు నేర్పెడు మంచికథను

అనగ గల దొక యూరు నీయవని లోన
వానియందున గల డొక హీనదశ్యుక్కు
దిక్కులేనట్టి వాడును దీనుడతడు
ఎనుబదేండ్లను దాటిన వృద్ధుడతడు

బిచ్చమెత్తును నాతడు నుత్సవమున
కరుణకలిగిన పడతులు కరమున తి
పెట్టుచుందురు పాత్రలో ప్రేమతోడ
ముసలిభుజియించు దానిని ముదము
మీఱ

ఇటులనెన్నియొ దినములు నేగిపోయె
వచ్చె తిరునాళ్ల యొక్క రోజు హెచ్చు
గాను
చాల బాగుగనుండెను సరసులకును
బయలు దేరెను ముదుసలి భక్తితోడ

వత్సరము వత్సరంబును ప్రజలుకోర
జరుపుచుందురు తిరునాళ్ల చక్కగాను
దేవదేవుని గొలిచెడిధీరమతులు
గలుగుచుందును వారికి ఘనముగాను

పగలుగడచెను పిదప ప్రొద్దుయును
బోయె
వర్షధారలు పడుచుండె పందిరిలగ
ముసలితాతయు యూరికి మొసలలేక
కూరుచుండెను నొకచోట కూర్మివదలి

వణకుచుండెను చలిబాధవదలకుండ
శక్తిగలవారు చూచియు చూడనట్లు
పోవుచుండిరి కొందరు పోజుపెట్టి
గేలిచేయుచునుండిరి కోర్కెదీఱ

బాలకులు వచ్చిరింపుగ పలువురటకు
ఇరువురుండిరి వారిలో విప్రులుగను
భాగ్యవంతులరయి గూడ బాలుపడక
ఎన్ని బాధలు పడినను ఎటులనైన

సేవచేసిరి వానికి చేతులలర
చేష్టలన్నిటి దేవతల్ చేరిచూడ
బాలురందలి గుణములు బాగు అనిరి
పిన్నలందలి బుద్ధులు పిల్లవగునె

ఎట్టి సమయములోనైన నిజముపలుకు
చేతనైనంత పరులకు సాయపడుము
బాలలీరీతి బుద్ధిగా బరగినపుడె
దేశమంతయు సుఖముల దేలియాడు

—o—

# కుక్క కాటుకు చెప్పు దెబ్బ

శ్రీ బొడ్డుపల్లి కృష్ణావధాని.

ఇద్దరు వైశ్యసోదరులు భాగాల పంపిణీదగ్గర తగాదాలు పడి పడి ఎలాగో మిగతావస్తు సామాగ్రి, ఇళ్ళు, పొలాలు పంచుకున్నారు. కాని ఒక ఆవు దగ్గర తగాదావచ్చింది. అది ఎవరికి రావాలా అని? "పెద్దవాణ్ణికదా! నాకు ఇమ్మంటాడు" పెద్దవాడు. చిన్నవాణ్ణి. నాన్నకు అమ్మకు నామీద ప్రేమ. నాకేరావాలంటాడు చిన్నవాడు. ఇలా కాదంటే కాదు అని ఒకమధ్య వర్తిదగ్గరకు వచ్చారిద్దరు.

మధ్యవర్తి "పోనీలే, ఇంటికి పెద్దవాడుగా అవుని ఇచ్చెయ్" అన్నాడు చిన్నవానితో.

"నేనివ్వనంటే ఇవ్వను" అన్నాడు పెంకిగా చిన్నవాడు.

"చిన్నవాడికి ఇవ్వరాదుటోయ్ అవుని" అన్నాడు పెద్దవాడితో.

"న్యాయం చెప్పండిబాబూ" అని ప్రాధేయపడ్డాడు పెదవాడు.

"అయితే వినండి. ముఖంనుండి నడుంవరకుఅంటే ముందటి సగము పెద్దవానికి, వెనకాల పొదుగుఅది అంటే రెండవ భాగము చిన్నవానికి వచ్చేటట్లు తీర్పుచెప్తున్నాను" అన్నాడు మధ్యవర్తి.

"అదేన్యాయం" అంటూ అక్కణ్ణించి చిన్నవాడు వెళ్ళిపోయాడు.

పెద్దవాడు మధ్యవర్తితో "అదేమిటి స్వామీ. అలాచెప్పారు. అంటే నేనావును మేపటము వాడు పాలుపితుక్కోవటమూనా. ఎంత అన్యాయమండీ" అన్నాడు.

"కంగారుపడకు నాయనా వాడికి తగినశాస్తి నేను చెప్తానుగా నీకు వాడు దారికిరావాలంటే నీవు ఈరోజునుంచే అవుకు గడ్డివేయరాదు. పైగా వాడు పాలుపితికే సమయానికి వచ్చేటట్లు అవును బాదు, వాడు తప్పక దారికివస్తాడు" అన్నాడు మధ్యవర్తి.

ఇంకేం ఆరోజునుంచే అవు చిక్కుతున్నది. చిన్నవాడు పాలుపితుకుతుంటే మన పెద్దబ్బాయి అవుని ముఖంమీద బాదటోడుతున్నాడు. అసలే నకనకలాడుతున్నదేమో ఒక తాపుతన్నింది ఆరోజు చిన్నబ్బాయిని.

"ఎందుకు దాన్ని బాదుతున్నావు. తిండి గూడలేక చంపుతున్నావు" అన్నాడు చిన్నవాడు.

"నాయిష్టం నాసగం నేనుమాన్నా చేసుకుంటాను. నీకెందుకు" అన్నాడు. అప్పుణ్ణించి చిన్నవాడు బుద్ధితెచ్చుకుని, అన్నతోకలిసి అవుని మేపుకుని చెరిసగంపాలు తీసుకోవటానికి రాజీకొచ్చాడు.

చూశారా! బాలలూ! కుక్కకాటుకు చెప్పుదెబ్బ.

---

మాడును చల్లబరచి
శిరోజములను నల్లబరచి
కుదుళ్లను పదిలము చేయునది

కేసరి గారి

భృంగామలక తైలము

వెల రు. 2

కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడ్

రాయపేట, మద్రాసు 14.